జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 5-11-2025 పేజీలు : 10

## పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సీఎంఆర్ రైస్ డెలివరీ లో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి
- సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



7 లో..

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్ బ్యూరో, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు.

మిగతా 5లో...

## జమ్మికుంట పట్టణంలో దారుణం..

### ప్రిన్సిపాల్ కొట్టాడని గడ్డి మందు తాగిన విద్యార్థులు





జమ్మికుంట, నవంబర్04 ( ప్రజాజ్యోతి ): ప్రిన్సిపల్ కొట్టాడని విద్యార్థులు గడ్డి మందు తాగిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది.మాస్టర్ స్వామి వివేకానంద స్కూల్ లో హాస్టల్ లో ఉంటూ 9వ తరగతి చదువుతున్న కేతిరి చరణ్ కుమార్, రామ్ చరణ్ అనే ఇద్దరు విద్యార్థులను ప్రిన్సిపాల్ కొట్టాడని ఆరోపిస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించారు. దీని పై విద్యార్థుల తల్లిదండ్రుల వివరణ కోరగా విద్యార్థులు హాస్టల్ భవనం పై ధూమపానం చేస్తున్నారని సోమవారం ప్రిన్సిపాల్ రామ్ చరణ్, చరణ్ లను మందలించి వారి తల్లిదండ్రులను పిలిచి మాట్లాడుతానని తెలిపారని అన్నారు.

మిగతా 8లో...

# గృహప్రవేశాలకు ఇందిరమ్మ ఇండ్లు సిద్ధం

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**



**తంగళ్ళపల్లి నవంబర్ 4 :(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల పరిధిలోని రాళ్లపేట, అంకిరెడ్డిపల్లె, అంకుసాపూర్, కస్బే కట్కూర్ , మండేపల్లి గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఈ నెల 6వ తేదీన అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల స్వంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. గూడులేనినిరుపేద కుటుంబం ఒక్కటీ మిగలకుండా ఇళ్ల పంపిణీ జరుగుతుందని, ఇదే ఇందిరమ్మ ప్రజా పాలన యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మునిగేలా రాజు, జూపల్లి రాజేశ్వర్ రావు, పొన్నం లక్ష్మణ్ గౌడ్,పెద్దూరు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు వినియోగించుకోవాలి

**చొప్పదండి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో



ఉన్నాయని వైద్యాధికారి డాక్టర్ కీర్తన మంగళవారం తెలిపారు. గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఆరోగ్య ప్రోగ్రామ్ మహిళలు వినియోగించుకోవాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో రహీముల్లా అనే మహిళ డెలివరీ కాగా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. అన్ని రకాల మందులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

**15 మందికి తీవ్ర గాయాలు**





**తిమ్మాపూర్ నవంబర్ 4(ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారు వద్ద రాజీవ్ రహదారి పై మంగళవారము తెల్లవారుజామున హైద్రాబాద్ నుండి కరీంనగర్ కు వస్తున్నటువంటి మెట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వడ్ల బస్తాల లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ ను వెనుక నుండి ఢీకొట్టడంతో బస్సులోని 15 మందికి ట్రాక్టర్ డ్రైవర్ కు తీవ్రంగా గాయాలయ్యాయి ఘటనా స్థలానికి చేరుకున్న ఎల్ఎండి పోలీసులు స్థానికుల సహాయం తో క్షతగాత్రులను 108 అంబులెన్సు లొ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు .ట్రాక్టర్ లొ ఉన్న వడ్ల బస్తాలు చెల్లచెదురుగా పడిపోయాయి ప్రమాద సంఘటనను పరిశీలించి దర్యాప్తు చేస్తామని ఎల్ ఎం డి పోలీసులు తెలిపారు.

# ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ నిలిపివేత.. ప్రజల ఆగ్రహం

**ఇబ్బందుల్లో ప్రజలు - నిర్లక్ష్యంలో సెస్ అధికారులు**



**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు, వేణుగోపాల స్వామి ఆలయ వీధిలో మరియు కేదారేశ్వర స్వామి ఆలయ వీధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు సెస్ అధికారులు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. ఈ నిలిపివేతకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడం, ప్రజలకు ముందుగానే హెచ్చరిక ఇవ్వకపోవడం, స్థానికుల ఆగ్రహానికి దారితీసింది. విద్యుత్ నిలిపివేత కారణంగా చిన్న వ్యాపారులు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వేడి కారణంగా ఇళ్లలో ఉన్న పిల్లలు, రోగులు కూడా ఇబ్బందులు పడినట్లు తెలిసింది. సెస్ అధికారులు “రాజన్నాలయ అభివృద్ధి పనులలో భాగంగా విద్యుత్ నిలిపివేశాం” అని చెబుతున్నప్పటికీ, ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక, ఈ ఘటనపై వివరాలు తెలుసుకోవడానికి “ప్రజా జ్యోతి” ప్రతినిధి పలుమార్లు స్థానిక సెస్ ఏఈకి ఫోన్ చేసినా స్పందించకపోవడం కొసమెరుపుగా మారింది. ప్రజల సమస్యలపైస్పందించాల్సినఅధికారులుఫోన్‌కేస్పందించకపోవడం బాధాకరమనిస్థానికులు మండిపడుతున్నారు. ప్రజలు ఇప్పుడు “వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలోనే ఇలాంటి నిర్లక్ష్యం జరిగితే, సాధారణ గ్రామాల్లో పరిస్థితి ఏమిటి?” అని ప్రశ్నిస్తున్నారు.

# గాయపడిన బాలుడికి తుడి లచ్చన్న ఆర్థిక సహాయం



**గంగాధర నవంబర్ 04:** (ప్రజాజ్యోతి): గంగాధర మండలం మధురానగర్ ఎక్స్ రోడ్ చౌరస్తా శనివారం సదర్ కార్యక్రమంలో ప్రమాదవశాత్తు గాయపడిన బాలుడు నీ సూర్య తేజ్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. విషయం తెలుసుకున్న తూడి లచ్చన్న వెంటనే స్పందించి 20000/-ఇరవైవేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నగరపు సత్యనారాయణ, తుడి లచ్చన్న యువసేన సభ్యులు, పిట్టలు మనోహర్, కోల అజయ్, పడాల తిరుపతి ద్వారా ఆర్థిక సహాయం అందించి ఫోన్ ద్వారా సూర్యతేజ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సూర్యతేజ ను ఆపదలో ఆదుకున్నందుకుగానుబాలుడి కుటుంబ సభ్యులుతూడి లచ్చన్న ధన్యవాదాలు తెలియజేశారు.


# గ్రామపంచాయతీ రికార్డులు పకడ్బందీగా నిర్వహించండి

**- డీపీఓ వీర బుచ్చయ్య**



**రామగిరి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ రికార్డులను క్రమపద్ధతిగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వీర బుచ్చయ్య సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రికార్డులు సమయానికి నవీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా జనన, మరణాల నమోదు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఏమైనా పైప్‌లైన్ లీకేజీలు ఉంటే తక్షణమే సరిచేయాలని, తాగునీటి సరఫరా సక్రమంగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ పద్ధతిగా జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, గ్రామంలోని స్మశానవాటిక, పల్లె ప్రకృతి వనం, సేగ్రిగేషన్ షెడ్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, నర్సరీలను ఎంపీవో దేవరకొండ ఉమేష్‌తో కలిసి పరిశీలించిన ఆయన పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రికి ఏనుగు మనోహర్ రెడ్డి నివాళి



**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి స్వర్గస్థులు కాగా, ఆయన స్మృతికి వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని హరీష్ రావు స్వగృహంలో దివంగత సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా సత్యనారాయణ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వ్యక్తిత్వ వికాసమే విజయానికి పునాది

**- విశ్రాంత మండల విద్యాధికారి : సురేష్ కుమార్- వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు అవగాహన**

**వేములవాడ,నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని రిటైర్డ్ మండల విద్యాధికారి సురేష్ కుమార్ సూచించారు.వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వ్యక్తిత్వ వికాస అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఏపిఏఐ (అడ్వాన్స్డ్ సైకలాజికల్ సర్వీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల మానసిక వికాసం, ఆత్మవిశ్వాసం, సమయపాలన, ఆత్మనియంత్రణ వంటి అంశాలపై వివరించారు. విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించే దిశగా క్రమబద్ధమైన సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం,



ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, కోటేశ్వర్, సలాం, రాజు, హమీద్, బాలకృష్ణ, జ్యోతి, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి తాళం వేయడంతో ఆందోళనకు దిగిన బిజెపి నాయకులు

**- ఆలయం జోలికి వస్తే ఊరుకోంబిమండల అధ్యక్షుడు శ్రీధర్ రావు**

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి**

**తంగళ్ళపల్లి నవంబర్ 4:(ప్రజా జ్యోతి):** తంగళ్లపల్లిమండలకేంద్రంలోని పురాతన త్రికూట శివాలయానికి కొందరు వ్యక్తులు కావాలనే తాళం వేసి, పూజారిని అసభ్య పదజాలంతో దూషించారని ఆలయ కమిటీ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై మంగళవారం బిజెపి నాయకులు ఆలయాన్ని సందర్శించి ఆందోళన వ్యక్తం చేశారు.ఆలయ కమిటీ సభ్యులు,బిజెపి నాయకులు మాట్లాడుతూ, త్రికూట ఆలయం కాకతీయుల కాలం నాటి చారిత్రక ఆలయమని తెలిపారు. హిందూ దేవాలయాలు అందరివని, భక్తితో పూజించాలి తప్ప ఇలాంటి దౌర్జన్య చర్యలు మానుకోవాలని పిలుపునిచ్చారు. స్థలపరమైన ఏవైనా వివాదాలు ఉన్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలని, భక్తుల మనోభావాలను గౌరవించాలని అన్నారు.హిందూ దేవాలయాల రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి,జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి,నాయకులుగజభీంకార్సంతోష్,కోలఆంజనేయులు,ఇటుకల రాజు, సిలివేరి ప్రశాంత్, దిడ్డి భాస్కర్, కోడం రమేష్, హనుమంత రెడ్డి, కాళీ చరణ్, సుధాకర్ గౌడ్, మెరుగు సత్యనారాయణ,కందుకూరి రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల మెరుగుదలకు కేంద్రమంత్రి బండి సంజయ్ సహకారం

**- రూ.1.80 కోట్లతో ఆధునిక పరికరాలతో ఏరియా ఆస్పత్రికి నూతన దశ**

**- ప్రజల పక్షాన బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- భాజపా రాష్ట్ర నాయకులు : ప్రతాప రామకృష్ణ**






**వేములవాడ, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):**వేములవాడ ఏరియా హాస్పిటల్‌లో వైద్య సేవలు మెరుగుపరచడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సుమారు రూ. 1.80 కోట్లవిలువైనఆధునికపరికరాలనుఅందజేశారు.ఆసుపత్రికిఈసీజీ యంత్రాలు, మల్టీపారా మానిటర్లు, అనస్థీసియా వర్క్‌స్టేషన్‌లు, డయథర్మీ యంత్రం, లెడ్ ఓటి లైట్, మృతదేహ భద్రపణ క్యాబినెట్ సహా పలు పరికరాలు అందుబాటులోకి వచ్చాయి.ఈ పరికరాల వల్ల ఆపరేషన్ థియేటర్, అత్యవసర,ప్రసూతి విభాగాల సేవలు మరింత సమర్థవంతంగా మారనున్నాయని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ "ప్రజా ఆరోగ్య సేవల అభివృద్ధికి కేంద్ర మంత్రి బండి సంజయ్ చూపిన చొరవ ప్రశంసనీయం.వేములవాడ ప్రజల తరపున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ప్రజల ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న ఆసక్తి కేంద్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం," అని పేర్కొన్నారు.

## శృంగేరి జగద్గురువులకు ఘన వీడ్కోలు

**ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి పయనం**

**ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ ఘన వీడ్కోలు**





**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):**అనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారదా శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు మంగళవారం ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరారు.శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి సంపూర్ణ అనుగ్రహాశీస్సులతో తత్కరకమల సంజాతులైన స్వామి వారు, ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో పలుక్షేత్రాలనుసందర్శించారు. హైదరాబాద్, కొంపల్లి,బాసర,వేములవాడ, భాగ్యనగరంలోని వివిధ ప్రాంతాల్లో స్వామి వారు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు.స్వామి వారి శృంగేరి పీఠానికి బయల్దేరిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నల్లకుంట శంకరమఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధాకృష్ణ శర్మ గారు మరియు అనేక మంది భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 4( ప్రజాజ్యోతి):** ఎలారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపర్డెంట్ మహేష్ బి గత ఆకస్మికంగా తనిఖీ చేసి తానా పరిసర ప్రాంతాలను పెండింగ్ కేసులను వాటి స్థితిగతులు పై తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు వివరాలను తెలుసుకొని శాంతి భద్రత పరిరక్షణ సంబంధించిన వివరాలు తెలుసుకున్నట్టు ప్రజలకు మరింత చేరువలు అయ్యే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని అన్నారు .విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యవేక్షణ చేసి ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండాలని గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెట్రోలింగ్ సమయము రౌడీ శీటర్లను తనిఖీ చేయాలని ప్రతిరోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టాలని ఆదేశించారు .ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణగా ఉండాలని ప్రజలతో మర్యాదకర పూర్వకంగా మాట్లాడాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్పీ గారి ,ఎస్ ఐ రాహుల్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భక్తులరద్దీతో మారు మ్రోగిన బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణం

## - బోనాలతో బారులు తీరిన భక్తులు



**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం రోజు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది.ప్రతి ఏడాది సోమవారం స్వామివారిని దర్శించుకున్న భక్తులు, ఆనవాయితీగా మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఈ ఏడాది కూడా కొనసాగింది.తెల్లవారు జామున నుంచే భక్తులు బోనాలు తయారుచేసి,ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి, తమ మనోకోరికలు నెరవేరాలని మొక్కులు చెల్లించుకున్నారు.జనం ఊరేగింపుతో ఆలయ ప్రాంగణం భక్తి జన సందోహంగా మారింది.భారీ రద్దీ కారణంగా క్యూ లైన్లు పొడవుగా ఏర్పడి, దర్శనానికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# ఇందిరమ్మ ఇల్లునుపరిశీలించిన మాజీఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 4. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పెద్దంపేట్ గ్రామంలో. ఇందిరమ్మ పథకంలో. నిర్మిస్తున్న. ఇల్లును. మాజీ. ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్. మంగళవారం రోజున. పరిశీలించారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. వ్యవ సాయ మార్కెట్. వైస్ చైర్మన్. సబ్బని రాజమల్లు. మాజీ సర్పంచులు. మాదాసి సతీష్. ఈద సత్యనారాయణ రెడ్డి. ఒరుగంటి కొమురయ్య. మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య. డైరెక్టర్లు దాగేటి రామచంద్రం. గాజుల మోహన్. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు .తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కార్తీక పౌర్ణమి దీపారాధనకు సిద్ధం

## ఆలయ ఈఓ : రమాదేవి



**వేములవాడ, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ నెల 5వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణం,భీమేశ్వర సదన్ పరిసర ప్రాంతాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రమాదేవి వెల్లడించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ వేలాది దీపాలతో ఆలయ ప్రాంగణం ప్రకాశించే ఈ వేడుకలో భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కటాక్షం పొందాలని కోరారు.

# రాజన్న సేవలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ



**వేములవాడ,నవంబర్ 4 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ దంపతులు మంగళవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేములు స్వరూప,వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి దర్శన ఏర్పాట్లలో సహకరించారు. దర్శనం అనంతరం మీడియాతో సుగుణ మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల వల్ల తెలంగాణ మహిళా సోదరీమణులు సంతోషంగా ఉన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మహిళల మద్దతుతో ఘన విజయం సాధిస్తారు" అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేముల స్వరూప, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత మిషన్ ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



**ముత్తారం నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** మండలంలోని మచ్చుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ వరి కోత మిషన్ చైన్ ట్రాక్ కొనుగోలు చేసుకోగా నూతన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పాల్గొని చైన్ మిషన్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చుపేట గ్రామ మాజీ సర్పంచ్ గోవిందుల పద్మా ఆనంద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాలు కాదు.. పనితీరు ముఖ్యం

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పనిచేసే వారికే పట్టం

### వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు : గుడిసె సదానందం

**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** డిసెంబర్‌లోజరగనున్నబార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదుల సమస్యలను పరిష్కరించగల అభ్యర్థులకే ఓటు వేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు.మంగళవారం హైకోర్టు ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్య అభ్యర్థి రాపోలు భాస్కర్ ప్రచారంలో భాగంగా వేములవాడ బార్ అసోసియేషన్ హాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతు ప్రకటించిన వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ, "గతంలో గెలుపొందిన కొందరు సభ్యులు న్యాయవాదుల సమస్యల పట్ల కనీస స్పందన చూపలేదు. బార్ కౌన్సిల్ కార్యాలయానికి వెళ్లినా పలకరించిన దాఖలాలు కూడా లేవు. ప్రస్తుతం న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఈసారి సమస్యలను పరిష్కరించే వారికి మాత్రమే మద్దతు ఇవ్వాలి" అని అన్నారు.అనంతరం అభ్యర్థి రాపోలు భాస్కర్ మాట్లాడుతూ, "గెలిచినట్లయితే న్యాయవాదులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గద్దం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

## కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి



**కరీంనగర్ క్రైం, నవంబర్ 04,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా,డంపింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు,ఈ సందర్భంగా మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గొల్లపల్లి గ్రామానికి చెందిన దర్శనాల మహేష్,దుర్శేడ్ గ్రామానికి చెందిన పుట్టరాజు,కిసాన్ నగర్ కు చెందిన పందుగ అనిల్,ట్రాక్టర్ యజమాని నీరుకుల్ల కుమార్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా కరీంనగర్ రూరల్ పోలీసులు బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పట్టుకున్నామన్నారు,వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు,మరల ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే పీడీయాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.

# అంతర్జాతీయ స్థాయి రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ టౌన్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రావమల్ల ఆద్య, 8వ తరగతి చదువువుతున్న గాదం సుధీక్ష ఇటీవల రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని రెండవ రౌండ్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు.. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక కాబడిన మొదటి 91 విజేతలలో పారమిత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం గట్టాలి

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



**తిమ్మాపూర్ నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటన విడుదల చేస్తూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం గట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మహిళా కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుతో కలిసి జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ నియోజకవర్గంఅభివృద్ధిపథంలో దూసుకుపోవాలన్నా, నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే ఏకైక మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు సేవాతత్పరుడనే పేరుందని, నవ నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం నవీన్ యాదవ్ నైజమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాహితానికి పాటుపడుతున్న నవీన్ యాదవ్ గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. ఈ ప్రచారంలో బెజ్జంకి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ పి. రాజశేఖర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, రాసూరి మల్లికార్జున్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, రావుల నర్సయ్య, వి.సంపత్ రెడ్డి, పులి రమేశ్, మధుసూదన్, సాదిక్, వేణు, సంతు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు. పండించిన పంట. దళారుల చేత మోసపోకుండా ఉండేందుకే. కొనుగోలు కేంద్రాలు



**కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. ఇప్పలపల్లె. మల్యాల. తారుపల్లి. కిష్టంపేట్. మొట్లపల్లి. చిన్న రాతుపల్లి. పెద్ద రాతపల్లి. తదితర గ్రామాల్లో. ఏర్పాటుచేసిన. వరి కొనుగోలు కేంద్రాలను. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్. రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్ విండో చైర్మన్. చదువు రామచంద్రారెడ్డి లు. మంగళవారం రోజున వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు. మాజీ ప్రజా ప్రతినిధులు. డైరెక్టర్లు. రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే దయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని.. గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి



**ఎల్లారెడ్డిపేటనవంబర్4 ప్రజా జ్యోతి:** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెట్టుపల్లి లక్ష్మమ్మ 102 మంగళవారం మరణించినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ముగ్గురు కుమారులు ,ఒక కుమార్తె ,తిమ్మాపూర్ గ్రామ ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు .ఒక మూడు తరాలకు సాధారణ ప్రసవాలను ఆమె అలవోకగా నిర్వహించేదని వైద్య సదుపాయాలు లేని సమయంలో సాధారణ కాన్పులను వైద్యం అందించేది పలువురు గుర్తు చేసుకున్నారు.

# పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 04 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని పత్తి రైతులు తమ పంటను విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రారంభిస్తున్నారనే తెలియజేసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్కెటింగ్, సీసీఐ, పోలీస్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిన్నింగ్ మిల్లుల సమ్మెతో రైతులందరూ ఇబ్బంది పడే అవకాశం ఉందని, మిల్లుల యజమానులు సమ్మెను విరమించుకోవాలని సూచించారు. సమ్మె కారణంగా, రైతులెవరికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ, సిసిఐ అధికారులను ఆమె ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగాచేయాలనిఇంచార్జికలెక్టర్గరిమఅగ్రవాల్ఆదేశించారు. కార్యక్రమం లో ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు... యువకుల వినూత్న ఆలోచన



**గంగాధర నవంబర్ 04(ప్రజాజ్యోతి):** గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామంలో ప్రజలు గత కొద్ది రోజులుగా కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోతులు ఇండ్లలోకి రాబడుతుండటంతో...గ్రామానికి చెందిన యువకులు రవి,మధు,రాజేంద్ర ప్రసాద్, హరికుమార్, శ్రీను, పలువురు యువకులు వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. రూపాయలు 1700/- వెచ్చించి చింపాంజీ దుస్తులు కొనుగోలు చేసి, దుస్తులు ధరించి, ఉదయం, రాత్రి, రోజుకొకరు తిరుగుతుండటంతో కోతులు భయంతో పారిపోతున్నాయని గ్రామస్థులు తెలిపారు.

# నూతన వధూవరులకు కళాకారుల ఆశీర్వాదాలు - శుభాకాంక్షలు

**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ (టియుఎఫ్) కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్,కళాతపస్వీ యెల్ల పోశెట్టి-సరిత దంపతుల మూడవ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలు మంగళవారం ఉదయం వరంగల్ కరీమాబాద్‌లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ గడ్డం సుధాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్, నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్, హనుమకొండ జిల్లా కన్వీనర్ కొలిపాక భాస్కర్, కాజీపేట మండల కన్వీనర్ నాగుల సుధాకర్, కో-కన్వీనర్ నమిండ్ల భాస్కర్, సహాయ కన్వీనర్ దేవేందర్, ప్రణీత, శ్రీనివాస్, మధు చారి, జేమ్స్ తదితర కళాకారులు హాజరయ్యారు.వీరు నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థుల్లో.దాగి .ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పాటవా పోటీలు .ఎంతో దోహదపడుతాయి

**మండల విద్యాధికారి. సిరిమల మహేష్**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 4 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో. టి షా టు. తెలంగాణ గెజిటెడ్. హెడ్ మాస్టర్ల సంఘం. ఆధ్వర్యంలో. ఇటీవల నిర్వహించిన. ఉపన్యాస పోటీలో. గంగారం గ్రామానికి చెందిన. సహస్రి. పెగడపల్లి గ్రామానికి చెందిన. సాయి హర్షిత. క్విజ్. టాలెంట్ విభాగంలో పెగడపల్లి గ్రామానికి చెందిన. కె. నిశాంత్. జిల్లా స్థాయి పోటీలకు.ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు. మంగళవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో. అభినందిస్తూ. ప్రశంస పత్రాలనుఅందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. సునీత. రఘురాం. జగదీశ్వర్. ఉపాధ్యాయ బృందం. విద్యార్థిని .విద్యార్థులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ధాన్యమును రైస్ మిల్లులకు త్వరగా పంపించాలి**

**ముస్తాబాద్: నవంబర్ 4 ( ప్రజా జ్యోతి):**
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఐకెపి సెంటర్లో రైతుల పరిస్థితి మహా ఘోరంగా ఉందని గూడెం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి సెంటర్లు లో ఆరబోసినా ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లర్లు తీసుకోకపోవడం వల్ల రైతులకు నానా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు, వాతావరణం పరిస్థితులు సరిగా లేకపోవడం ఎప్పుడు వర్షం పడుతదో తుఫాన్ వచ్చి ధాన్యం తడిసిపోతదేమో అన్న భయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు, ధాన్యంలో కొనుగోలు చేయాలి, కొనుగోలు చేసిన ధాన్యమును వెంటనే రైస్ మిల్లులకు లోడింగ్ చేసి పంపించాలని విజ్ఞప్తి చేశారు, అధికారులు, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్రం పై దృష్టి పెట్టి ధాన్యం వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని మాట్లాడడం జరిగిందని తెలిపారు, ధాన్యం కొనుగోలు పూర్తికానియెడల రైతుల అందరం కలిసి ధర్నా రాస్తారోక చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆరేపల్లి మోహన్ ప్రచారం



**మానకొండూర్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడా, లక్ష్మీనరసింహనగర్, శ్రీనగర్ కాలనీ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కొనగల మహేష్ లతో కలిసి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ మెంబర్లతో సమావేశంలో పాల్గొన్న ఆరెపల్లి మోహన్..

# ముడి సరుకుల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి

**-రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 04:**
ముడి సరుకుల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ లోని వివిధ ట్రేడ్స్ లో అవసరమై ముడి సరుకుల 6 లక్షల 48 వేల రూపాయలతో కొనుగోలు చేయడానికి నిర్ణయించామని, 196 అంశాలకు సంబంధించిన ముడి సరుకులు ఒకే ప్యాకేజీలు సరఫరా చేసేందుకు ఆసక్తిగల సంస్థల నుంచి కొటేషన్ దరఖాస్తు ద్వారా ఆహ్వానిస్తున్నామని తెలిపారు .ఆసక్తి గల సరఫరాదారులు తమ కొటేషన్లను అందజేయాలని, ఇతర వివరాలకు రామగుండం ఐటిఐ ప్రిన్సిపల్ కార్యాలయం నందు సంప్రదించాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా పోటీల నిర్వహణ

**జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక**

**ధర్మారం నవంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలంలోని టీ-శాట్ మరియు తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ఉపన్యాస విభాగంలో కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్.సునంద శ్రీ, వ్యాసరచన విభాగంలో పి. జశ్విత జడ్పిహెచ్ఎస్ నంది మేడారం,క్విజ్ లో కేవీఎం. సుభాషిణి జెడ్పిహెచ్ఎస్ ధర్మారం విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారు.ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించారు.మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులకు మండల విద్యాధికారిపి.ప్రభాకర్‌ప్రశంసపత్రాలనుఅందజేశారు.ఈకార్యక్రమంలోకాంప్లెక్స్‌ప్రధానోపాధ్యాయులుఏ.శీల,ఉపాధ్యాయులుభాస్కర్,శర్మ,అంజయ్య, శ్రీధర్‌రెడ్డి,దేవరాజ్,శేషగిరిరావు, సంతోషమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.




# మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్-04:-**
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని , సుల్తానాబాద్, గోదావరిఖని, ఓదెల, ధర్మారం, శ్రీరాంపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ , పారిశుధ్య పనులు డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం నగరంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సివరేజి, సెప్టిక్ ట్యాంక్, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. 5 ఇంక్లైన్ కాలనీ లో అసంపూర్ణంగా వివిధ దశల్లో వున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులు నిర్మించుకునేలా అలాట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఆర్ అండ్ బి ఇ ఇ బావ్ సింగ్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రచ్చపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం



**ధర్మారం నవంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో ధనలక్ష్మి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం ఏఎంసి చైర్మన్ రూప్ల నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అరిగి లింగయ్య,ఏఎంసి డైరెక్టర్ లు,రచ్చపల్లి, చింతలపల్లి గ్రామ శాఖల అధ్యక్షులు బెల్లాల మల్లయ్య, నారా లక్ష్మణ్,మాజీ సర్పంచ్ దేవి వీరేశం,ఏపీఎం,సిసి,వివో సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు,రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను యువత వినియోగించుకోవాలి

**జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్జాబ్ మేళాకు విశేష స్పందన**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ -04:**
ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలనిజిల్లాఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొన్నారని, కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం , ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పారంభం

**మంథని పిఎసీఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్**

**మంథని, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిర్వహించబడే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు బుధవారం ప్రారంభించనున్నట్లు మంథని పిఏసీఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తెలిపారు. మంథని మార్కెట్ కమిటీలో ఉదయం 10.00 గంటలకు, ఎక్లాస్ పూర్ లో ఉదయం 10.30 గంటలకు సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంఘ పాలకవర్గ సభ్యులు, ఏఎంసి చైర్మన్, పాలకవర్గ సభ్యులు, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు హాజరై విజయవంతం చేయలని కోరారు.



## 3 రోజుల పాటు సిసిఐ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పత్తి కొనుగోలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), నవంబర్-04:-**
రాబోయే 3 రోజుల పాటు జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్స్, సిసిఐ, ప్రైవేటు కొనుగోలు నిలిపి వేస్తున్నామని అసోసియేషన్ వారు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. సీసీఐ విధించిన నిబంధనలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానం , పక్క జిల్లాల రైతులను అనుమతి అనుమతించడం, పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీసీఐ వారు కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు పత్తి కొనుగోలు నిలిపేస్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అంశాలను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్ , తీసుకు రాకూడదని, తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి కాటన్ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, పోలీస్ శాఖ రవాణా శాఖ ఫైర్ శాఖ అగ్నిమాపక శాఖ సీసీఐ అధికారులు మరియు జిన్నింగ్ మిల్లు ఓనర్లు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు నిర్మాణం

**కమ్యూనిటీ పోలీస్ ప్రోగ్రాం లో భాగంగా నిఘా నేత్రాలతో నేరాలను అరికట్టవచ్చు**

**ముత్తారం ఎస్సై ఎన్, రవికుమార్**



**ముత్తారం నవంబర్ 0,4 (ప్రజా జ్యోతి):**
మండలంలో ప్రస్తుత సమయంలో జరుగుతున్న నేరాలను అరికట్టే విధంగా ఎస్సై ఎన్. రవికుమార్ సిసి కెమెరాలను కమ్యూనిటీ పోలీస్ ప్రోగ్రాం కింద పలువురి సహాయంతో మండలంలోని మెయిన్ చౌరస్తాల దగ్గర సీసీ కెమెరాలు నిర్మించే కార్యక్రమం చేస్తున్న సందర్భంగా వారు మాట్లాడారు. వివిధ ప్రాంతల నుండి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మండలంలోని గ్రామాలలో ఎవరు లేని ఇండ్లల్లో, షాపులలో, రోడ్ల పై వెళు ృతున్న ఆడవారి మేడలోనుండి బంగారపు అభరణాలు దొంగతనాలకుపాల్పడుతున్నకారణంగ, నేరాల నియ%శీ%త్రణ కొరకు మరియు ప్రజల యొక్క భద్రత దృశ్య ముందస్తు చర్యగా అడవి శ్రీరాంపూర్ సెంటర్లో ఎస్సైఎన్. రవికుమార్, అడవి శ్రీరాంపూర్ %ఇ% రోడ్ వద్ద గల స్తానిక షాప్ ఓనర్స్ వారి సహకారంతో నాలుగు %జజ% కెమెరాలను కమ్యూనిటీ పోలీసింగ్ క్రింద అమర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, రాజకుమార్, ఆర్ఎంపి డాక్టర్ రాజేందర్ డా. శంకర్ ఎలక్ట్రికల్ షాప్ కుమార్, గోపాలరావు, రామచంద్రారెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ నేరెళ్ల కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-సీఎంఆర్ రైస్ డెలివరీ లో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి**

**-సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-04:-**
2024-25 ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2024-25 ఖరీఫ్ పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఖరిఫ్ 2024 సీజన్ సంబంధించి 99.5 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సీఎంఆర్ డెలీవరి లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని , దీనికి కృషి చేసిన మిల్లర్లకు, అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో మరో 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్ ఉందని, పెండింగ్ రైస్ డెలివరీ కూడా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. రబీకి సంబంధించి రైస్ డెలివరీ కూడా గడువు లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కేటాయింపు కు బ్యాంకు గ్యారంటీ అందించడం తప్పనిసరిగా ఉందని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లందరు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప .దేవుని కృప తో. ప్రజలంతా చల్లగా ఉండాలి

**మాజీ. ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్**

కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 4. (ప్రజా జ్యోతి):కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. పాండవుల గుట్టపై. నూతనంగా నిర్మించిన. అయ్యప్ప దేవాలయంలో. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మంగళవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వీణ సదయ్య. వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్. సబ్బని రాజమల్లు. మాజీ సర్పంచులు. మాదాసి సతీష్. ఓరుగంటి కొమురయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు. అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## భజన గీతాలతో మార్మోగిన భక్తాంజనేయ స్వామి దేవాలయం

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**



**జమ్మికుంట,నవంబర్04( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట రైల్వే స్టేషన్ పక్కనగల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయ అర్చకులు రాజేష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు, భజనలు నిర్వహించారు.. శివరామ కృష్ణ భజన మండలి సభ్యులు రాత్రి 7గంటల నుండి 10 గంటల వరకు భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన గీతాలు ఆలపించారు. కార్తీకమాస ఆకాశ దీపం ఎత్తి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మల్కపేట రిజర్వాయర్ లో పడి వృద్ధుడు మృతి

**కోనరావుపేట: నవంబర్.04(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం మల్కపేట ప్రాజెక్టు లో నిజామాబాద్ గ్రామానికి చెందిన బద్దెపురి నారాయణ (80) అనే మతిస్థిమితంలేని వృద్ధుడు రిజర్వాయర్లో పడి మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 31న రాత్రి సమయంలో ఇంట్లోనుండి వెళ్ళిపోయి, కనబడటం లేదని అతని కొడుకు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. నారాయణ గురించి వెతుకుతున్న సందర్భంలో మంగళవారం అతని కుటుంబసభ్యులకు మల్కపేట రిజర్వాయర్లో ఒడ్డుకి శవంలా కొట్టుకొని వచ్చి కనిపించగ తమకు సమాచారం అందించారన్నారు. ఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని బయటకి తీపించి, శవపంచనామ నిర్వహించి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామన్నారు. మృతుని కుమారులు, కూతుర్లు ఉన్నారు.తమ తండ్రి మతిస్థిమితం లేక నీటిలో దిగడం వల్ల, ప్రమాదవశాత్తూ మునిగి ఈత రాక చనిపోయి ఉంటాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



# జమ్మికుంట పట్టణంలో దారుణం

## ప్రిన్సిపాల్ కొట్టాడని గడ్డి మందు తాగిన విద్యార్థులు





**జమ్మికుంట, నవంబర్04 ( ప్రజాజ్యోతి ):**
ప్రిన్సిపల్ కొట్టాడని విద్యార్థులు గడ్డి మందు తాగిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది.మాస్టర్ స్వామి వివేకానంద స్కూల్ లో హాస్టల్ లో ఉంటూ 9వ తరగతి చదువుతున్న కేతిరి చరణ్ కుమార్, రామ్ చరణ్ అనే ఇద్దరు విద్యార్థులను ప్రిన్సిపాల్ కొట్టాడని ఆరోపిస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించారు. దీని పై విద్యార్థుల తల్లిదండ్రుల వివరణ కోరగా విద్యార్థులు హాస్టల్ భవనం పై ధూమపానం చేస్తిన్నారని సోమవారం ప్రిన్సిపాల్ రామ్ చరణ్, చరణ్ లను మందలించి వారి తల్లిదండ్రులను పిలిచి మాట్లాడుతానని తెలిపారని అన్నారు. దీంతో భయపడిన విద్యార్థులు సోమవారం ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు బయట తిరిగి హాస్టల్ కి వచ్చారని, రాగానే ప్రిన్సిపల్ రూములో వేసి తల్లిదండ్రులను పిలుస్తానని తెలిపి సాయంత్రం 6 గంటలకు బయటికి రూమ్ నుండి తీశారని తెలిపారు సాయంత్రం ఏడు గంటలకి విద్యార్థులు ఫర్టిలైజర్ రోడ్డులో గల ఓ షాపులో గడ్డి మందు ని కొనుగోలు చేసి హాస్టల్ కి వచ్చి రాత్రి 11 గంటల ప్రాంతంలో విద్యార్థులు ఇద్దరు చెరొక గ్లాస్ గడ్డి మందు తాగారని తెలిపారు.. అర్ధరాత్రి 1 తర్వాత కడుపునొప్పి ఎక్కువ కావడంతో పదో తరగతి చదువుతున్న విద్యార్థికి తెలుపగా అతడు హాస్టల్ ఉన్న వార్డెన్ కి తెలుపగా పాఠశాల యాజమాన్యం అప్రమత్తమై జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని తెలిపారు.

**అవమానం భరించలేక గడ్డి మందు తాగుడు : విద్యార్థి తల్లి:**విద్యార్థుల ముందు ప్రిన్సిపల్ కొట్టి రూములో పెట్టి 4 గంటల పాటు బందించడం తో అవమానం భరించలేక తన కుమారుడు కేతిరి చరణ్ కుమార్ గడ్డి మందు తాగాడని తల్లి తెలిపింది. ఇదే హాస్టల్ లో 3వ తరగతి నుండి చదువుతున్నడని చేయని తప్పుకు అందరిముందు కొట్టడం వల్లే గడ్డి మందు తాగడానికి ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యార్థులకు మెరుగైన వైద్యం సౌకర్యం కల్పించాలి : మండల విద్యాధికారి:**ప్రిన్సిపల్ కొట్టాడని గడ్డి మందు తాగిన ఇద్దరి విద్యార్థులని ఆస్పత్రికి వెళ్లి జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత పరామర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సంఘటన జరిగిన తీరుని అడిగి తెలుసున్నారు. విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. పాఠశాల యాజమాన్యం తో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం వరంగల్ కి తీసుకెళ్ళని సూచించారు.



## కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల తగ్గుముఖం

**- భద్రత పెంపుదలపై ప్రత్యేక దృష్టి-కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్ క్రైం, నవంబర్ 04,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ,పౌరుల భద్రతకు కట్టుబడి ఉన్నామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. గత మూడు సంవత్సరాల 2023-25 వరకు రోడ్డు ప్రమాదాల డేటాను విశ్లేషించి, రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు, అలాగే ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులు చేపట్టవలసిన చర్యలను గురించి మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ వివరించారు. 2023 సంవత్సరం కి గాను నివేదించబడిన కేసుల సంఖ్య 673 కాగా వాటిలో మరణించిన వ్యక్తులు 215 , తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 65 మంది. 2024 సంవత్సరం కి గాను నివేదించబడిన కేసుల సంఖ్య 774 కాగా, మరణించిన వ్యక్తులు 200, తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 27 మంది. 2025 సంవత్సరం కి గాను నివేదించబడిన కేసుల సంఖ్య 621, మరణించిన వ్యక్తులు 158, తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 34 మంది. 2024తో పోలిస్తే, 2025 సెప్టెంబర్ వరకు మొత్తం కేసుల సంఖ్య మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. అయినప్పటికీ, ప్రతి ప్రాణ నష్టం తీవ్రమైనదే. ముఖ్యంగా, రాష్ట్ర రహదారులు అనుకుని ఉన్న గ్రామాలు, గ్రామీణ డివిజన్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా నమోదువుతున్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని సీపీ తెలిపారు.రోడ్డు భద్రతకు సంబంధించి ఏవైనా సలహాలు లేదా అత్యవసర పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ (డయల్ 100) ను సంప్రదించాలని కోరారు.

# ఆయిల్ పామ్ తోటల పరిశీలన



**జగిత్యాల రూరల్, నవంబర్ 04,ప్రజాజ్యోతి:**
జగిత్యాల్ మండలంలోని అంతర్గామ్ గ్రామంలోని మంగళవారం రోజున ఆయిల్ పామ్ తోటలను జగిత్యాల్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్,జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి,లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటల్లో వచ్చే చీడ పీడలు, తెగుళ్ళు, పోషక లోపాలను గుర్తించడం వాటి యాజమాన్య పద్ధతులు శ్యామ్ ప్రసాద్ వివరించారు.ప్రస్తుతం తోటలలో బోరాన్ లోపం ఉందని, ప్రతి చెట్టుకు 100 గ్రాములు బోరాన్ వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ,జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్, నియోజకవర్గ ఉద్యాన అధికారి కే. స్వాతి,ఉద్యాన విస్తరణ అధికార్లు అన్వేష్,అనిల్, లోహియా కంపెనీ మేనేజర్ విజయభరత్, క్షేత్ర సిబ్బంది రమణ, అంబారి పేట, అంతర్గం గ్రామ ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా దీపోత్సవం

**కోరుట్ల నవంబర్ 04 ప్రజాజ్యోతి:**
కార్తీక మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం ఆలయ అర్చకులు ఉద్దంటి శ్రీకాంత్, శ్రీధర్ ల నేతృత్వంలో రంగు రంగుల ముగ్గులు వేసి, సాయంత్రం దీపోత్సవం



కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, మాజీ కమిటీ గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు, స్వీట్ హౌస్ లలో తనిఖీలు,జరిమానాలు

**కోరుట్ల నవంబర్ 04 ప్రజాజ్యోతి:**
కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని రెస్టారెంట్లు, హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మంగళవారం తనిఖీలు నిర్వహించి, పరిశుభ్రత పాటించని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హెూమ్ లు, బేకరీలు, హెూటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని, సరైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు. లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు




తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, హేమంత్ మున్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# సైట్ ఇంజనీర్ ను ఢీ కొట్టిన డోజర్ వాహనంరోడ్డు మరమ్మతు పనులు చేస్తుండగా ఘటన

**- తీవ్ర గాయాలతో ఇంజనీర్ మృతి..**

**- గుట్టు చప్పుడు కాకుండా వాహనాన్ని తరలించిన కాంట్రాక్టర్**

**- స్థానికుల ఒత్తిడితో పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**- రాకేష్ కుటుంబానికి న్యాయం చేయాలని పరువురి డిమాండ్**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్04:**
గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం సమీపంలో జరిగిన ప్రమాదంలో సైట్ ఇంజనీర్ రాకేష్ అక్కడికక్కడే మృతి చెందారు. మండలంలోని గణపురం గాంధీనగర్ మధ్య మేడారం జాతర సందర్భంగా బుర్రకాయల గూడెం. రైస్ మిల్లు ఎదురుగా రోడ్డుకు మరమ్మతు పనులు చేస్తుండగా కంపెనీ సైట్ ఇంజనీర్ మార్కింగ్ చేస్తున్న క్రమంలో డోజర్ వాహనం అతివేగంగా వచ్చి సైట్ ఇంజనీర్ ను ఢీకొట్టడంతో తోడ భాగం నుండి పురుషాంగానికి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఢీ కొట్టిన వాహనాన్ని రైస్ మిల్లులో దాచి మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వెళ్తున్న సందర్భంలో ప్రమాద విషయం బయటపడడంతో వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపురం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన సర్వ రాకేష్ (32) అనే సైట్ ఇంజనీర్ గాంధీనగర్ గ్రామంలోని డాంబర్ ప్లాంట్ లో సైట్ ఇంజనీర్ గా రెండు ఏళ్లు గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో డాంబర్ ప్లాంట్ కు ప్యాచ్ వర్క్ కాంట్రాక్ట్ రావడంతో ఆ పనులు చేస్తున్నారు. సైట్ ఇంజనీర్ రాకేష్ పని స్థలం వద్ద మార్కింగ్ చేస్తున్న క్రమంలో డోజర్ వాహనం అతివేగంగా వచ్చి రాకేష్ ను కొట్టింది. దీంతో రాకేష్ కు తొడ భాగంలో తీవ్ర గాయాలు కావడంతో ఈ క్రమంలో గణపురంకు చెందిన కొందరు అటుగా వెళ్తున్న వారు గమనించి ఆయన వద్దకు వెళ్లి హార్ట్ బీట్( సి పి ఆర్) చేశారు. ఒక్కసారి కండ్లు తెరిచి చూసి అనంతరం మృతి చెందినట్లు తెలిపారు. కాగా కాంట్రాక్టర్ డోజర్ వాహనాన్ని ఓ రైస్ మిల్లులో దాచిపెట్టగా. విషయం తెలుసుకున్న విలేకరులు సంఘటన స్థలానికి చేరుకొని ఫోటోలు తీస్తుండగా కాంట్రాక్టర్ వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతిచెందిన రాకేష్ కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ అత్యుత్సాహం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పెట్రోల్ బంక్ తొలగించాలని బిజెపి నాయకులు ర్యాలీ

**-ఎద ప్రజలకేన హైడ్రా**



**జగిత్యాల టౌన్, నవంబర్ 04,ప్రజాజ్యోతి:**
బిజెపి ఆధ్వర్యంలో 2025నవంబర్ 04 మంగళవారం రోజున స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు పట్టణ బీజేపీ నాయకులు ర్యాలీ గా మునిసిపల్ కార్యాలయం వరకు వెళ్లి మున్సిపల్ మేనేజర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఇది మున్సిపాలిటీ చేతగానితనం, అధికారుల పట్టిం పులేనితనం, పాలకవర్గాల అవినీతి వల్లే 100 కోట్లకు పైగా విలువ చేసి మున్సిపల్ భూమి అన్యాక్రాంతమైందని అన్నారు. 70 ఏండ్ల సమస్యను మున్సిపాలిటీ పరి ష్కరించలేకపోతున్నదంటే పాలకవర్గాలు, అధికారుల్లో ఎంతటి నిర్లక్ష్యం అవినీతి ఎంత ఉన్నదో అర్థం చేసుకోవచ్చు అని విమర్శించారు. 1964లో వివాదం ఏర్పడినప్పుటి నుంచి మున్సిపల్ పాలకవర్గాలు భూమిని స్వాధీనం చేసుకునే అంశంపై దృష్టిపెట్ట లేదు బంక్ యాజమాన్యంతో కుమ్మక్కయి ఎన్నడూ పట్టించుకున్న దాఖలాలు లేవు యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపోయిందని రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని బిజెపి నాయకుల ఆరోపించారు వెంటనే బంక్ నీ కాంప్లెక్స్ నీ తొలగించాలని డిమాండ్ చేశారు లేని ఏడల బిజెపి మున్సిపల్ కార్యాలయంను పెట్రోల్ బంక్ ని ముట్టడిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏసీఎస్ రాజు, సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ లింగాంపెట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు అంకర్ సుధాకర్, టకుర్ కిషోర్ సింగ్, బషెట్టి ప్రభాకర్, మాడిషెట్టి మల్లేశం, నవ్వాట్ సురేష్, బుర్ర ప్రమోద్, గొడిసెల నాగరాజు, బిట్టు, నరేష్, నల్ల నారాయణ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్ ,వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన పాక్స్ చైర్మెన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి





**జగిత్యాల రూరల్,నవంబర్ 4,ప్రజాజ్యోతి:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల ఆధ్వర్యంలో నర్సింగాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. వరి ధాన్యము ధర గ్రేడు ఏ రూ 2389/–సాధారణం రూ2369/–ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు శీలం సురేందర్ ,మహిపాల్,భాస్కర్ శ్రీనివాస్, తిరుపతి, బుచ్చన్న సంఘ కార్యదర్శి గాజేంగి వేణు, సిబ్బంది రాజేష్ రైతు సోదరులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.